# ఆక్రమణలకు ఆజ్యం..

- రాజీవ్ చౌక్‌లో మళ్ళీ వెలుస్తున్న తడకల షెడ్లు, డబ్బాలు



2వ పేజీలో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 26, ఏప్రిల్ 2024 పేజీలు: 04

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదరను కలిసిన

# దళిత జర్నలిస్టుల ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్

### దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవాధ్యక్షుడిగా మంత్రి దామోదర రాజనర్సింహా..

### సంక్షేమ పథకాల్లో దళిత జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత కల్పించాలి..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

**తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య** శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా ను దళిత జర్నలిస్టుల ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాషా పోగు జాన్, సంగారెడ్డి జిల్లా అధ్య క్షులు యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సత్క రించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. అనంతరం సంఘం ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులుగా మంత్రిని ఉండాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించి, గౌరవ అధ్యక్షులుగా ఉండేందుకు అంగీకా రం తెలిపారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటిని మరిం త బలోపేతం చేసేందుకు తనవం తు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.దళిత జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భం గా దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థా పక అధ్యక్షుడు కాశపోగు జాను కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షుడు జగత్ ప్రకాశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్ మహబూబ్ నాగర్ జిల్లా అధ్యక్షుడు కొంగళ్ళ కృష్ణయ్య, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, దళిత జర్నలిస్టులు మహేష్ రాథోడ్, రాజు, మేఘరాజు నాయక్, మధు, మిల్సన్ తదితరులు పాల్గొన్నారు.





# అవ్వా.. అధైర్యపడకు..

## కానిస్టేబుల్ రాందాస్ సాహసం ఎనలేనిది..

- అవ్వను భుజాల మీద మోసుకుంటూ కొండెక్కేశాడు..
- శభాష్ రామదాసు అంటున్న భక్తులు, ప్రజలు
- ఈ కొండలు ఎక్కాలంటే గుండెలు జారినట్టే
- ఒక్కరు నడవాలంటే ఇబ్బంది.. అందులో అవ్వను ఎత్తుకొని గమ్యానికి చేర్చిన కానిస్టేబుల్..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 25:

**రామదాస్ కానిస్టేబుల్‌గా** ఉంటూ ఆపదలో ఉండే వారికి తన వంతు సహాయంగా ముందు కు వెళుతూ.. ఇప్పటికే ప్రజలు శభాష్ అంటు న్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన రామ్ దాస్ అచ్చంపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా కొనసాగుతున్నారు. ఈనెల 22 నుండి 24 వరకు ప్రాంతంలోని వెలిసిన సలేశ్వరం లింగమయ్య మిగతా 2లో..





## టిడిపి నుండి జనగామ నర్సింగ్‌రావు నామినేషన్

- కంటోన్మెంట్‌లో టిడిపి జెండా ఎగరవేస్తాం..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో, టిడిపి జెండా ఎగరవేస్తామని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జనగామ నర్సింగ్ రావు తెలిపారు. గురువారం నాడు నియోజకవర్గంలోని బొల్లారం ఆదర్శనగర్ లో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నామినేషన్ పత్రం సమర్పించిన నర్సింగ్ రావు. బొల్లారం ఆదర్శ నగర్ కు చెందిన టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జనగామ నర్సింగ్ రావు మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేయలేదని, స్థానిక నాయకుడినైనా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే అభ్యర్థి గెలవాలన్న, టిడిపి పార్టీ కార్యకర్తలే దశ దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. ఆదర్శ నగర్‌లోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నమినేషన్ పత్రం సమర్పించి, డప్పు, దరువుల నడుమ భారీ ర్యాలీగా నామినేషన్ దాఖలు చేయడానికీ కంటోన్మెంట్ బోర్డుకు కార్లు, ఓపెన్ టాప్ జీప్ లో బయలు దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రావు, జనగామ అంబిక, టీటీడీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ప్రతాప్, డీ.ఆర్ శ్రీనివాస్, అనూరాధ, నాగరాజు గౌడ్, కైలాష్ గౌడ్, కట్టెల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# అవ్వా అధైర్యపడకు..



(మొదటిపేజీ తరువాయి..)

స్వామి ఉత్సవాలు మూడు రోజులపాటు కనుల పండుగగా కొనసాగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ, అచ్చంపేట సీఐ ఆదేశాల మేరకు జాతరలో విధులు నిర్వహించేలా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం చివరి రోజు సలేశ్వరం జాతర కావడం పట్ల సాయంత్రం వేళలో వృద్ధురాలు స్వామి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో మెట్లు ఎక్కుతూ ఇబ్బందిగా కనబడుతున్న ఆ వృద్ధురాలు దగ్గరికి కానిస్టేబుల్ రామదాసు వెళ్ళాడు. ఇట్టి విషయం అచ్చంపేట సీఐ శ్రీనివాస్ కు సమాచారం తెలుపగా... ఎలాగైనా ఆ అవ్వను కొండపైకి క్షేమంగా తీసుకురావాలని రాందాస్ కు తెలిపారు. ఇలాంటి విషయంలో రాంబాబు చురుకుగా ముందుంటాడు. ఎత్తయిన కొండలను లెక్కచేయకుండా సహాూపేతంగా ఆ వృద్ధురాలిని తన భుజాలపై మూసుకుంటూ కొండలు ఎక్కసాగాడు. అవ్వను ఎత్తుకొని వెళున్న దృశ్యాలను చూసి భక్తులు, ప్రజలు శభాష్ రాందాస్ కానిస్టేబుల్ అంటూ ప్రశంసలు కురిపించారు. ఈ కొండలను ఒక్కరు ఎక్కాలంటేనే ఎంతో ఇబ్బందికరంగా ఉంటుంది. అలాంటిది సలేశ్వరం లోయలో నుండి పై వరకు దాదాపు నాలుగు కిలోమీటర్లను అవలీలగా అవ్వను ఎత్తుకొని గమ్యస్థానానికి చేర్చారు. ఈ వీడియో బాగా సోషల్ మీడియా, వాట్సాప్ లలో వైరల్ అయింది.

# ఆక్రమణలకు ఆజ్యం..

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గత ప్రభుత్వ హయాంలో వనపర్తిలో రోడ్ల విస్తరణను మంచికో చెడుకో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేపట్టి సుమారు 80% పనులు పూర్తి చేశారు. మిగతా పనులు పురోగతి దశలో ఉండగానే ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. వనపర్తి ప్రజల చిరకాల వాంఛను ఎలాగైనా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఆనాడు నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయే వారిని ఒప్పించో భయపెట్టో ఎక్కడ ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందుకు సాగారు. విస్తరణలో భాగంగా రోడ్లపై జీవనం సాగించే ఫుట్ పాత్ వ్యాపారులకు ఒక అడ్డాను కల్పించి రేకుల షెడ్లను ఏర్పాటు చేసి జీవనోపాధికి మార్గం చూపారు. ఇందులో భాగంగానే పట్టణానికే తలమానికంగా ఉన్న రాజీవ్ చౌక్ లో ఖాళీగా ఉన్న స్థలాన్ని పక్కాగా నిర్మాణాలు చేసి అక్కడే వ్యాపారాలు చేసే వారికి ఇవ్వాలని గత పాలకులు నిర్ణయించారు. కానీ అనుకున్న ప్రకారం నాడు వారు నిర్మించలేకపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ స్థలం అర్హులకు అక్కడే ఏళ్ల తరబడి వ్యాపారం చేసే వారికి దక్కుతుందని అందరూ భావించారు. కానీ గత వారం రోజులుగా అర్హులో, అనర్హులో తెలియదు కానీ కొందరు ఇష్టానుసారంగా రాత్రికి రాత్రి తడకల షెడ్లు, తోపుడు బండ్లు, చుట్టూ కట్టెలు కట్టి స్థలం ఆక్రమించుకోవడం, డబ్బా దించడం లాంటివి చేశారు. ఎక్కడైనా చిన్నపాటి ఆక్రమణ జరిగితే నానా హంగామా చేసే మునిసిపల్ అధికారులు, పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. అసలే పట్టణ నడిబొడ్డున కోట్లు గుమ్మరించినా దక్కని ఆ స్థలంలో యదేచ్ఛగా ఆక్రమణలు జరుగుతుంటే అటు మునిసిపల్ అధికారులు, ఇటు పాలకవర్గం వారికి కనపడడం లేదా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణలను తొలగించి విలువైన స్థలంలో నూతన నిర్మాణాలు చేపట్టి అక్కడే జీవనోపాధి పొందుతున్న వారికి అవకాశం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశ తిలక్ నామినేషన్ దాఖలు

- **కంటోన్మెంట్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌కు భారీ ర్యాలీతో కదలిన కాషాయ దళం**
- **ప్రతి స్థానంలో మాదిగ అభ్యర్థులను గెలిపించాలి: మందకృష్ణ మాదిగ**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, భారీ మెజార్టీతో ఓటర్లు తీర్పునివ్వనున్నారని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.వంశ తిలక్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం నాడు పికెట్ నుండి కంటోన్మెంట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో తరలివచ్చి, కంటోన్మెంట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కంటోన్మెంట్ లో బిజెపి ఎంతో బలోపేతంగా ఉందని నాయకులు ఓటర్లు కార్యకర్తలు తనకు ప్రోత్సహిస్తున్నారని ఆయన దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం ప్రాంతంలో ప్రతి డివిజన్ లో బీజేపీ క్యాడర్ పటిష్టంగా ఉందని ఇంతకుముందు జరిగిన ఎన్నికల్లో బిజెపి తారా స్థాయికి చేరుకొని అదేవిధంగా ఈసారి జరగబోయే ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... మాదిగ కులస్తులకు మొదటిసారిగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో అవకాశం లభించిందని అందుకు బిజెపి నాయకులకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో మాదిగ కులస్తుల అధిక శాతం ఉన్నందున వంశ తిలక్ విజయం సులభంగా ఉంటుందని మంద కృష్ణ మాదిగ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌కి రావలసిన బకాయిలను స్టేట్ గవర్నమెంట్ నుంచి వసూలు చేసామని, కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని. కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానక నర్మదా మల్లికార్జున్, 150 డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బాణాల శ్రీనివాసరెడ్డి, నాయకులు బి.ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.





# గురువుకు గుండెపోటు..

- మాట సాయంతో ఆదుకున్న శిష్యుడు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



గురువుకు గుండెపోటు వస్తే శిష్యుడు తన మాట సాయంతో ఆసుపత్రి వర్గాలను ఒప్పించి ప్రాణాలు కాపాడాడు. వనపర్తి పట్టణంలో రెండు దశాబ్దాలుగా చిన్నారులకు తైక్వాండోలో శిక్షణనిచ్చి ఎందరికో దేహదారుఢ్యంతో పాటు ధైర్య సాహసాలు నింపిన మాస్టర్ ప్రభాకర్ గౌడ్‌కు ఇటీవల గుండె పోటు వచ్చి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చేతిలో చిల్లి గవ్వలేక ఆసుపత్రిలో చేరి ప్రాణాలు కాపాడుకునేందుకు తన సతీమణి తన ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు కుదువ పెట్టి తన భర్తను కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఇంతలోనే తీవ్ర అస్వస్థతలో ఉన్న ప్రభాకర్ గౌడ్ కు తన శిష్యుడు రాష్ట్ర ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం గుర్తుకు వచ్చి ఆయన సేవలను వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ మేరకు ప్రభాకర్ గౌడ్ కుటుంబ సభ్యులు వెంటనే మురహరి బుద్ధారం కు సమాచారం చేరవేయడంతో హుటాహుటిన మలక్పేటలోని యశోద ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో చర్చించి ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు చేయించారు. అంతకుముందు ఆరోగ్యశ్రీ మా ఆసుపత్రిలో వర్తించదని ప్రభాకర్ గౌడ్ కుటుంబీకులకు ఆసుపత్రి యాజమాన్యం తెగేసి చెప్పడంతో కార్మిక సంఘం నేతగా ఉన్న మురహరి తనదైన శైలిలో ఆసుపత్రి యాజమాన్యంతో చర్చించగా వైద్యం చేసేందుకు ముందుకు వచ్చి చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. దీంతో తన గురువు రుణం తీర్చుకున్నానన్న సంతోషం శిష్యుడికి మిగలగా తాను తన శిష్యుడికి అందించిన యుద్ధ విద్యలో ఎంతో ఎత్తుకు ఎదిగి చివరికి తన ప్రాణాలు కాపాడినందుకు నేను ఎంతో గర్వపడుతున్నానని మాస్టర్ ప్రభాకర్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు.

# నల్లమల్ల బిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి




- శ్రీపబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజలు
- కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చింది
- మద్దిమడుగు క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతా
- ప్రతి కార్యకర్త 100మందిని కలిసి గెలుపు కోసం కృషి చేయాలి
- ప్రచారంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 25:**

ఈ ప్రాంత నల్లమల్ల బిడ్డగా ప్రజలందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం లోని పదర, అమ్రాబాద్, అచ్చంపేట మండలాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ముందుగా పదర మండలం మద్దిమడుగు గ్రామంలోని శ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు, పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. తధానంతరం అర్చకుల తో స్వామి వారికి పూజలు నిర్వహించారు. అక్కడినుండి ఆయా గ్రామాలలో మీదుగా జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆడిగడుగులు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామాల మండల ప్రజలు భ్రమరతం పలుకుతూ ఘన స్వాగతం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...... కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను నేటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మరోసారి ఎన్నికల్లో గెలుపు కోసం ముందుకొస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యా అని ప్రశ్నించినప్పుడే వారికి తగిన బుద్ధి వస్తుందన్నారు. ఈ ప్రాంత నల్లమల్ల ప్రజలు ఎంపీ అభ్యర్థిగా గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే శ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయాన్ని పర్యటక ప్రాంతంగా అన్ని విధాలుగా తీర్చిదిద్దామన్నారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త గ్రామాలలోని ప్రజల్లో దగ్గరికి వెళ్లి ఒక్క కార్యకర్త 100 మందిని కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. గడిచిన నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు గురించి తెలియపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేస్తుందో ప్రజలకు వివరంగా తెలుపాలన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల్లో ముందుందని గుర్తు చేశారు. కనీసం ప్రస్తుత కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్రాగునీరు, కరెంటు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. మోసపూరితమైన మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి తీరాలని ప్రజలకు కార్యకర్తలకు వివరంగా తెలిపారు. అక్కడి నుండి అచ్చంపేట పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# తెలుగు సినిమా ప్రైడ్ అవార్డ్స్..

## కార్యక్రమానికి అతిధిగా మూసా ఆలీ ఖాన్..

- గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్ అండ్ మోర్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 2024 ఉగాది పురస్కారాలు

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్న్యూస్) -ఏప్రిల్ 25:**

వంశీ హెూలిస్టిక్ సెంటర్ డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ ఏ శ్రీ నివాస్ అంగరంగ వైభ వంగా నిర్వహిస్తున్న ఉగాది పురస్కారాలు కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే. ఈ కార్యక్రమంలో సినీ నటులు సామాజిక సేవ కులు, వివిధ రంగాల్లో సేవలు అందించే ప్రముఖులకు పురస్కారాలు అందజేస్తారు. డాక్టర్ వంశీ కృష్ణ వంశీ టీవీ చానెల్ మరియు ఆంగ్ల పత్రిక ద్వారా డాక్టర్ ఏ శ్రీ నివాస్ సామాజిక సేవల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఉగాది పురస్కారాలు కార్యక్రమం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంతో మంది ప్రముఖులతో పాటు నన్ను కూడా అతిధి గా ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ వంశీ కృష్ణ డాక్టర్ ఏ శ్రీ నివాస్ నిర్వహిస్తున్న ఉగాది జాతీయ పురస్కారాలు. సంగీతం, నృత్యం, సాహిత్యం, విద్య, వైద్య, న్యాయవాద, టీవీ, సినీ రంగం, రాజకీయ రంగం, సామాజిక సేవ, వ్యాపార, పారిశ్రామిక, క్రీడా, కళా రంగం, జ్యోతిష్యం, వాస్తు, అర్చక, పురోహిత తదితర రంగాల నుండి అవార్డులు ఇస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మాపై ఇంకా మరిన్ని బాధ్యతలు సేవా కార్యక్రమాలు చేసేందుకు మాకు ఈ కార్యక్రమాలు దోహద పడతాయని ఇంకా సేవా గుణాన్ని మెరుగుపరుచుకోని సమాజసేవలో మరింత చురుగ్గా పాల్గొంటామని మూసా ఆలీ ఖాన్ తెలియజేశారు. నన్ను ఎంతగానో ప్రోత్సహిస్తున్న పత్రికా ప్రతినిధులకు ఎలక్ట్రానిక్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు నాతోటి సినీ కళాకారులకు నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# నాచారంలో కాంగ్రెస్ ప్రచార జోరు

- నాచారం కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా నాచారంలోని భవాని నగర్ కార్తికేయ నగర్ గడపగడపకు తిరుగుతూ ఇంటింటికి గ్యారంటీ పేరుతో జాతీయ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయాలు 25 హామీలను వివరిస్తూ మహిళా న్యాయం పేరు తో పేద కుటుంబాల్లోని మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఏటా రూపాయలు లక్ష సహాయం చేయడం అదేవిధంగా మహిళలను అన్ని విధాలుగా గౌరవించాలని అన్ని రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి వారి మేలుకోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాగే మల్కాజ్గిరి పార్లమెంటులో పట్నం సునీత మహేందర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అదేవిధంగా పలు కాలనీలో ఉన్న ఓటర్లందరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కార్యకర్తలు మహి ళా కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు.









## మూడో సెట్ నామినేషన్ దాఖలు చేసిన

# పోతుగంటి భరత్ ప్రసాద్

**ఫోకస్ న్యూస్-నాగర్కర్నూల్ ప్రతినిధి:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత ప్రసాద్ గురువారం తన మూడవ సెట్ నామినేషన్ పత్రాన్ని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి. ఉదయ్ కుమార్ కు అందజేశారు. అనంతరం మీడియా ప్యాంటు వద్ద పార్లమెంటు సభ్యుడు పి. పోతుగంటి రాములు మాట్లాడుతూ... భారత ప్రసాద్ మూడవ సెట్ నామినేషన్ కు హాజరైన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. తనను ఎంపీగా గెలిపిస్తే రూ. 1500 కోట్లతో జిల్లా లో కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు హైవే రోడ్డు, ఐకాన్ బ్రిడ్జిని మంజూరు చేస్తానన్నారు. గద్వాల మాచర్ల రైల్వే లైన్ ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కన్సర్న్ చేయడం కోసం పంపిస్తే, ప్రభుత్వ ఆమోదించకపోవడం దురదృష్టకరమన్నారు.



రాష్ట్రానికి మూడు కేంద్రీయ విశ్వవిద్యాలయాల ప్రతిపాదనకు వనరులు చూపించమని తెలిపాడు. రాష్ట్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తే చూపించలేదని అందుకే అది ముందుకు సాగలేదని తెలిపారు. కల్వకుర్తి నుంచి శ్రీశైలం వరకు వయా సోమశిల ద్వారా హైవే రోడ్డు, హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు ఆరు లైన్ల నేషనల్ రోడ్డు ప్రతిపాదనలు చేశానన్నారు. ఇకముందు



మాజీ మంత్రి పి. మహేందర్ నాథ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడుస్తానన్నారు. ఆ విధంగానే భరత్ ప్రసాదను ఎంపీగా గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. ప్రజల సాక్షిగా ప్రజాసేవకే కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నరేంద్ర మోడీ తన కుమారుని బిజెపి పార్లమెంటు అభ్యర్థిగా టికెట్ కేటాయించడంను గొప్ప విజయంగా, అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రిని చేయాల్సిన గొప్ప సంకల్పంతో ముఖ్య అతిథులుగా హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి బిజెపి పార్టీ ఇన్చార్జి తల్లోజి ఆచారి, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్థానిక బస్ డిపో నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున నామినేషన్ రాలిలో పాల్గొన్నారని పేర్కొన్నారు.

---

## రామ్ రహీం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

- ఎండల తీవ్రతకు దాహార్తిని తీర్చుకుంటున్న బాటసారులు
- ఆటో యూనియన్ నాయకులను ప్రశంసిస్తున్న ప్రజలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 25:** ప్రత్యేక వేసవి నీ దృష్టిలో పెట్టుకొని అచ్చంపేట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రామ్ రహీం పేరిట చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వేసవి కాలం ఎండల తీవ్రతకు ప్రజలు బాటసారిలు నీటి కోసం తహతహలాడుతూ హెూటల్లను ఆశ్రయిస్తున్నారు. అచ్చంపేట పట్టణంలో ఎప్పుడు రద్దీగా ఉండడం పట్ల రామ్ రహీం ఆటో యూనియన్ ఆటో యూనియన్ నాయకులు గ్రహించి పదిమందికి దాహార్తిని తీర్చే బాగుంటుందని ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. బుధవారం ఎండ తీవ్రతకు తాళలేక బాటసారిలు పెద్ద ఎత్తున చలివేదులు దగ్గరికి వచ్చి దాహార్తిని తీర్చుకున్నారు. ఈ చలివేంద్రం పెట్టడం పట్ల మాకెంతో ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ అలీ, మరి కొంతమంది పాల్గొన్నారు.




## టి.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివేదిత ఇంటింటా ప్రచారం

- ప్రజాసేవ చేస్తాను ఒక్క అవకాశం ఇవ్వండి: నివేదిత

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 2వ వార్డు పరిధిలోని రసూల్ పురా జై కేసీఆర్, జై బీఆర్ఎస్ నినాదాలతో హెూరెత్తింది. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గన్ బజార్ తో పాటు పలు ప్రాంతాల్లో క్యాంపెయిన్ చేశారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. సాయన్న కుమార్తె అయిన తనకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని నివేదిత కోరారు. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, పనులేవీ జరగడం లేదని విమర్శించారు. మళ్లీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ కే ఓటేయాలని నివేదిత విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కుమార్ ముదిరాజ్, సీనియర్ నాయకులు దేవలపల్లి శ్రీనివాస్, వాహబ్, అజ్జు, సమీర్, ఫసీ, రఘురామన్, ఆంజనేయులు, జిలానీ, నర్సింహా, మల్లేశ్, మహేశ్, తబ్రేజ్, సురేశ్, పొన్నాల బాబు, ప్రవీణ్ , చంద్రకాంత్ పాల్గొన్నారు.



